ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, తెలుగు, సంస్కృతం, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, కామర్స్, బీబీఏ(రిటైల్ ఆపరేషన్స్), హిస్టరీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులు బోధించడానికి అధ్యాపకులు కావాలన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం, ఎస్సీ, ఎస్టీలు అయితే 50శాతం మార్కులతో ఉత్తీర్ణత తప్పనిసరి. నెట్/సెట్/పీహెచ్‌డీ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 24న మధ్యాహ్నం 2 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

లక్ష్మీగణపతి ఆలయం వద్ద భక్తుల నిరసన



ఆలయ ప్రధాన గేటు వద్ద నిరసనకు దిగిన భక్తులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-3లోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద రెండో రోజు శనివారం సైతం భక్తులు హౌసింగ్‌బోర్డు అధికారుల తీరుపై నిరసన తెలిపారు. ఆలయాల్లో జాగా అమ్ముకోవడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, అయ్యప్ప మాలధారణ సమయంలో ఐదు వేల మందికి అన్న సమారాధన జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం తన ఆలోచన మార్చుకొని భక్తుల సౌకర్యార్థం ఖాళీ స్థలాన్ని అమ్మకుండా చూడాలని కోరారు. జై శ్రీరాం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇప్పటికే దీనిపై మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు భక్తులను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అధికారుల తీరు మార్చుకోవాలని, లేదంటే భక్తుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సఫ్దర్‌నగర్‌లోని నాలా వద్ద స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో సఫ్దర్ నగర్, రాజీవ్‌గాంధీ నగర్‌ల్లోని నాలా పరివాహక ప్రాంతాల్లో కార్పొరేటర్ సబీహా బేగం, జీహెచ్ఎంసీ అధికారులు, ఏఈ రంజిత్, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసిన నేపథ్యంలో అల్లాపూర్‌లోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఆయా కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ నేత ఎండీ గౌసుద్దీన్, సయ్యద్ రియాజ్, అబ్దుల్ సలీం, అస్లాం, మల్లేష్, నర్సింహా రెడ్డి, షమ, పర్వీన్ పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బాలానగర్, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన సంధ్యారాణికి రూ.59 వేలు, చంద్రమౌళికి రూ.50 వేల చొప్పున మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అందజేశారు. *- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి)*

డీసీ ఇస్లావత్‌ను కలిసిన కార్పొరేటర్



జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ డీసీ ఇస్లావత్ సేను శనివారం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష కలిశారు. ఈ సందర్భంగా నూతన డీసీగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. *- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి)*

ఆపరేషన్ ముస్కాన్‌తో 283 మంది పిల్లలకు రక్షణ

హైదరాబాద్ సిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతలో 283 మంది పిల్లలను రక్షించి, అందులో 273 మందిని వారి కుటుంబీకులకు అప్పగించామని సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన తెలిపారు. జూలై 1 నుంచి ప్రారంభమైన ఆపరేషన్ ముస్కాన్‌లో షీ టీమ్స్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షీ టీమ్స్ వారం రోజుల వ్యవధిలో 129 డెకాయి ఆపరేషన్స్ చేపట్టిందని, భరోసాలో 31 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించామని ఆమె పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కూకట్‌పల్లి, జూలై 19(ఆంధ్రజ్యోతి): లారీని బైక్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ ఎస్‌హెచ్‌వో నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం కుత్బుల్లాపూర్‌కు చెందిన సురేశ్ (35) ద్విచక్ర వాహనంపై హెచ్‌ఏఎల్ గేట్(2) వైపు వెళ్తున్న క్రమంలో యూ టర్న్ తీసుకుంటున్న లారీని ఢీకొట్టాడు. దీంతో సురేశ్ లారీ వెనుక చక్రాల కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ సునీల్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బోనాలకు భారీ ఏర్పాట్లు

- పోచమ్మ, చిత్తారమ్మ ఆలయాల్లో నేడు వేడుకల నిర్వహణ
- సుందరంగా ముస్తాబైన ఆలయాలు
- ఉత్సవాలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- భారీ సంఖ్యలో తరలిరానున్న భక్తులు



కేపీహెచ్‌బీ ఆలయంలోని పోచమ్మ తల్లి



మూసాపేట్ ఆలయంలోని చిత్తారమ్మ తల్లి



కేపీహెచ్‌బీ రెండో రోడ్డులోని కనకదుర్గమ్మ అమ్మవారు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసం బోనాలకు కేపీహెచ్‌బీలో పోచమ్మ తల్లి, మూసాపేట్‌లో చిత్తారమ్మ ఆలయాలు ముస్తాబయ్యాయి. వేడుకల కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటల వరకు ఆధ్యాత్మికతతో కాలనీలు, బస్తీల్లో డప్పులు, మేళాలు, ఊరేగింపులతో పోతురాజుల విన్యాసాలు, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకోనున్నాయి. రాత్రి జరిగే ఫలహార బండ్ల ఊరేగింపు చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. భక్తజనం పోటెత్తడంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోవాల్సిందే.

లష్కర్ తర్వాత ఇక్కడే..

జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ వెళ్లే మెయిన్ రోడ్డులో పోచమ్మ తల్లి ఆలయం ఉంది. ఇక్కడ జరిగే బోనాల వేడుకలకు ప్రత్యేకత ఉంది. తెలంగాణ వాదులతో పాటు సీమాంధ్ర ప్రజలు ఎక్కువగా అమ్మవార్లకు బోనాలు సమర్పించే సంస్కృతికి శ్రీకారం చుట్టారు. బోనాలు, నైవేద్యం సమర్పించేందుకు వచ్చే భక్తులతో పాటు ఆదివారం బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. కేపీహెచ్‌బీ ప్రాంతానికి పోచమ్మ తల్లిని గ్రామ దేవతగా కొలవడం ఆనవాయితీగా ఉంది. మధ్యాహ్నం మటన్, చికెన్‌తో సుమారు 10వేల మందికి అన్న సమారాధన చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరాజు, కార్యదర్శి బుట్టో రాంబాబు నాయుడు తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఫలహార బండ్ల ఊరేగింపు అట్టహాసంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మూసాపేట్‌లో..

మూసాపేట్‌లో జరిగే బోనాలు యావత్ రాష్ట్రంలో జరిగే బోనాలుగా చెప్పవచ్చు. అన్ని జిల్లాల నుంచి ఇక్కడకు బతుకుదెరువు కోసం వచ్చి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారు అధికంగా ఉంటారు. దీనికి తోడు మూసాపేట్ ప్రాంతంలో పుట్టి పెరిగిన వారు చిత్తారమ్మ దయ మాపై ఎల్లవేళలా ఉంటుందని నమ్ముతుంటారు. లష్కర్ బోనాల తర్వాత వచ్చే గురువారం బస్తీలోని అమ్మవార్లకు బోనాలు సమర్పించడం ఇక్కడి ఆనవాయితీ. ఆదివారం అన్ని బస్తీల వారు కలిసి చిత్తారమ్మకు బోనాలు సమర్పించడం, తొట్టెల ఊరేగింపు, ఫలహార బండ్ల ఊరేగింపుతో పండుగ వాతావరణం నెలకొంటుంది. బస్తీల్లోని వీధులతో పాటు మూసాపేట్ నుంచి ఆంజనేయనగర్ చౌరస్తా వరకు భక్తులతో కిటకిటలాడనుంది.

కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2, 3లో..

కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లోని కనకదుర్గమ్మ ఆలయంలో జరిగే బోనాల వేడుకల్లో రాయలసీమ, కోస్తాంధ్ర ప్రజలు పాల్గొంటారు. అమ్మవారి ఆశీస్సులు ఉన్నంత కాలం ఏ లోటు లేకుండా బోనాల వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ కొండారెడ్డి పేర్కొన్నారు. రోడ్డు నంబర్-3లోని నల్లపోచమ్మ ఆలయంలో బోనాలు వేడుకలు ఆదివారం జరగనున్నాయి. ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బోనాల సమర్పణ తర్వాత మధ్యాహ్నం అన్న సమారాధన కోసం ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



విద్యుత్ కాంతులతో కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని పోచమ్మ తల్లి ఆలయం



మూసాపేట్‌లోని చిత్తారమ్మ ఆలయం

పారిశుధ్య కార్మికుల సేవలకు వెలకట్టలేం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రత కిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 19(ఆంధ్రజ్యోతి): సూర్యుడు ఉదయించక ముందే కాలనీ రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి, కాలనీలను పరిశుభ్రం చేస్తూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. పారిశుధ్య కార్మికులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నందుకే ప్రజలు అనారోగ్యం బారిన పడటం లేదన్నారు. కార్మికులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పరిశుభ్రత పరిరక్షణ పరికరాలను తప్పక వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, ఎస్ఎస్ మనోరెడ్డి, ఎస్ఆర్‌పీ వినయ్‌కాంత్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత..

కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం 25 మంది లబ్ధిదారులకు మొత్తం 12లక్షల 15 వేల రూపాయల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులందరూ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరామర్శ..

కూకట్‌పల్లి గ్రామానికి చెందిన సుంచు దేవరాజ్ శనివారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

కలుషిత నీరు సరఫరా కాకుండా చూడండి

జలమండలి అధికారులను కోరిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్



ఇందిరాగాంధీ పురంలో నీటి నమూనాలను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్

కూకట్‌పల్లి, జూలై 19(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో నల్లాల నుంచి కలుషిత తాగునీరు సరఫరా కాకుండా చూడాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ జలమండలి అధికారులకు సూచించారు. కొద్ది రోజులుగా తమ కాలనీకి కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీపురం వాసులు కార్పొరేటర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన సమస్యను జలమండలి మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా, జలమండలి అధికారులతో కలిసి శనివారం కాలనీలో పర్యటించి నల్లా నీటి నమూనాలనుసేకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో కలుషితనీటి కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన జలమండలి అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు సయ్యద్‌గౌస్, అన్వర్, సలీమ్, షౌకత్, కైసర్ అస్మత్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో శుక్రవారం కురిసిన వర్షానికి జలమయమైన కాలనీల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లపై నిలిచిన వరద నీటిని జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి బయటకు తరలించారు. స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది, రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

వర్షంతో తిప్పలు.. కనిపించని హైడ్రా బృందాలు



వసంతనగర్‌లో వరద నీటిలో ఆగిపోయిన వ్యాన్



వెంకటేశ్వరనగర్‌లో ఓ ఇంటిపై కూలిన చెట్టు

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): కుండపోత వర్షానికి శుక్రవారం రాత్రి వసంతనగర్ మెయిన్ రోడ్డులో ఓ వాహనం వరదనీటిలో ఆగిపోయింది. వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో ఓ ఇంటిపై చెట్టు కూలింది. అయితే ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

హైడ్రా బృందాలు 24/7 అందుబాటులో ఉంటున్నాయని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆగస్టు 10న 'రన్ ఫర్ ఎస్ఎంఏ-2025'

హైదరాబాద్ సిటీ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ) ప్రభావిత కుటుంబాలకు మద్దతు అందించే ఉద్దేశంతో తల్లిదండ్రుల ఆధ్వర్యంలో క్యూర్ ఎస్ఎంఏ ఇండియా పేరుతో సేవా సంస్థను నిర్వహిస్తున్నారు. కాగా, ఈ సంస్థ ఆగస్టు 10వ తేదీన 'క్యూర్ ఎస్ఎంఏ ఇండియా-రన్ ఫర్ ఎస్ఎంఏ-2025' పేరుతో 3వ విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆవిష్కరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 25, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 65, బజ్జి మిర్చి 55, కాకరకాయ 32, బీరకాయ 28, క్యాబేజీ 18, బీన్స్ 55, క్యారెట్ 45, గోబి పువ్వు 25, దొండకాయ 23, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 27, క్యాప్సికం 70, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 15, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 65, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకర కాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి రైళ్ల రాకపోకల సమాచారం

అల్లాపూర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమ(వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైళ్ల సమయ సూచికలు. రైల్వే అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం.. ++ గుర్తు కల్గిన ట్రైను సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి అని అర్థం. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం. సమయ సూచికలో మార్పులు వంటి సమాచారం గురించి స్టేషన్ అధికారులను సంప్రదించాలి.

లింగంపల్లి వైపు..

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
మధ్యాహ్నం: 12:01&&
సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++
రాత్రి: 20:11, 20:22, 20:42++, 28:02, 28:07, 28:41&&, 28:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++
అర్ధరాత్రి: 00:17

ఫలక్‌నుమ వైపు(వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట)..

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36
రాత్రి: 20:11&&, 20:16++, 28:41, 28:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు(వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)..

ఉదయం: 07:20, 08:15, 10:05
సాయంత్రం: 16:20++&&, 17:30, 19:10
రాత్రి: 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, సఫిల్‌గూడ, రామకృష్ణాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం గుండ్లపోచంపల్లి, గౌడవల్లి.)

ఉదయం: 10:26, సాయంత్రం: 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)

సాయంత్రం: 17:36

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



ట్రాఫిక్ సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్ కాలనీలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమతానగర్ కాలనీ నుంచి ప్రగతినగర్ వెళ్లే వాహనాలతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లు, జియోఫైబర్ స్తంభాలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై వారితో చర్చించారు.



అధికారులతో కలిసి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఖేల్‌కాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): వర్షపునీటి ప్రవాహం కోసం నాలాల నిర్మాణాలు, మరమ్మతులు, పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేయాలని భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని ఎల్‌ఐజీకాలనీలో జరుగుతున్న వాటర్ డ్రైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలో వర్షపునీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కాలనీలో లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షపునీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ దేవేందర్, ఏఈ ఫైజన్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన ఎస్టేట్ అధికారులు

బీహెచ్‌ఈఎల్ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం

ఖేల్‌కాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ యాజమాన్యానికి చెందిన స్థలాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ ఎస్టేట్ డీజీఎం సురన్ ప్రసాద్ హెచ్చరించారు. ఎంఐజీకాలనీలో బీహెచ్‌ఈఎల్ సరిహద్దుల ప్రాంగణంలో జరిగిన నిర్మాణాలను కూల్చివేసి నోటీసులు అందజేశారు. కాలనీవాసుల సౌకర్యార్థం యాజమాన్యం సహాయసహకారాలు అందిస్తుండగా, సరిహద్దు నివాసితులు బెల్ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వాటిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, తాజాగా జరిగిన నిర్మాణాలను సైతం తొలగించామని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు.

నేడు ఘటాల ఊరేగింపు.. అమ్మవారి గ్రామోత్సవం

ఖేల్‌కాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): బెల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయం, ఎంఐజీకాలనీలోని రేణుకాఎల్లమ్మతల్లి ఆలయాల్లో శుక్రవారం ప్రారంభమైన బోనాల మహోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్దమ్మ తల్లి ఆలయంలో కుంకుమార్చనలు, లలితాసహస్రనామార్చనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని శాకంబరి అవతారంతో అలంకరించి పూజలు చేశారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అలంకరించి ఉత్సవాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం జరిగే ప్రధాన వేడుకల సందర్భంగా ఘటాల ఊరేగింపు, ఫలహారాల బండిపై అమ్మవారి గ్రామోత్సవం తదితర వేడుకలు నిర్వహించనున్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో నేడు ప్రత్యేక పూజలు

ఖేల్‌కాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఉపాలయంలో ఆదివారం ఆడికృత్తిక పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రమణ్యం తెలిపారు. ఉదయం నిత్యపూజలతో పాటు విశేష ఫలపంచామృతాభిషేకం,అర్చనలు, అభిషేకాలు, సుబ్రమణ్య స్వామి కల్యాణం నిర్వహిస్తామన్నారు. కాలనీవాసులు తరలిరావాలని కోరారు.



అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్ కాలనీలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమతానగర్ కాలనీ నుంచి ప్రగతినగర్ వెళ్లే వాహనాలతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుకు పడ్డుగా ఉన్న చెట్లు, జియోఫైబర్ స్తంభాలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై వారితో చర్చించారు.

ఆపరేషన్ ముస్కాన్‌తో 283 మంది పిల్లలకు రక్షణ

హైదరాబాద్ సిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతలో 283 మంది పిల్లలను రక్షించి, అందులో 273 మందిని వారి కుటుంబీకులకు అప్పగించామని సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన వెల్లడించారు. జూలై 1వ తేదీ నుంచి నుంచి ప్రారంభమైన ఆపరేషన్ ముస్కాన్‌లో షీ టీమ్స్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షీ టీమ్స్ ఆధ్వర్యంలో వారం రోజుల వ్యవధిలో 129 డెకాయి ఆపరేషన్స్ చేపట్టామని, భరోసాలో భాగంగా 31 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించామని ఆమె పేర్కొన్నారు.

బోనాలకు ఘన ఏర్పాట్లు

- వైభవంగా వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమైన ఆలయాల నిర్వాహకులు
- చందానగర్ సర్కిల్ పరిధిలో ముస్తాబైన అమ్మవారి ఆలయాలు
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించిన అధికారులు



విద్యుత్ దీపాలతో అలంకరించిన గంగారం పోచమ్మ ఆలయం

చందానగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయల్లో బోనాల వేడుకలకు ప్రత్యేకత ఉంది. అందుకు అనుగుణంగా వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లోని అమ్మవారి ఆలయాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు వంటి పలు సౌకర్యాలు కల్పించారు. ఆలయాల వద్ద చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉపకమిషనర్ శశికళ శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. గంగారం పోచమ్మ, తారానగర్ పోచమ్మ, రెడ్డి కాలనీ పోచమ్మ, వేముకుంట నల్లపోచమ్మ, హుడా కాలనీ రేణుక జమదాగ్ని ఆలయం, రాజీవ్‌గృహకల్ప పోచమ్మ తదితర అమ్మవార్ల ఆలయాలను విద్యుత్ దీపాలలో అలంకరించారు.



తుల్జాభవానీ అమ్మవారి ఆలయం వద్ద విద్యుత్ వెలుగులు

వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి: సీఐ

బోనాల పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని చందానగర్ సీఐ సుంకరి విజయ్ కోరారు. చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని ఆలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎవరైనా గోడవలు చేసినా, ప్రేరేపించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హచ్చరించారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపకమిషనర్ ప్రశాంతి

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఉపకమిషనర్ ప్రశాంతి

గచ్చిబౌలి, జూలై 19(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా దోమల విషయంలో అశ్రద్ధ చేయొద్దని ఉపకమిషనర్ ప్రశాంతి ప్రజలకు సూచించారు. శనివారం కొండాపూర్‌లోని మైహోమ్ మంగళ నివాసితులతో సమావేశం నిర్వహించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని, ఇళ్లలో ఉన్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులను జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. దోమల నివారణ కోసం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్లలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పారిశుధ్య సిబ్బంది తల్లిదండ్రులతో సమానమని, కరోనా సమయంలో వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కాలనీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకర పరిసరాల కోసం శ్రమించారన్నారు. పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కిట్లను పంపిణీ చేస్తుందని, వారు తమ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని, వారి ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పారిశుధ్య విభాగం సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంత్‌రావు, రామకృష్ణగౌడ్, మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- అప్పుడే ప్రజలు సుఖవంతమైన జీవనం కొనసాగిస్తారు
- అధికారులతో నిర్వహించిన సమావేశంలో జడ్సీ హేమంత్
- సమన్వయలోపంతోనే వర్షం పడినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆగ్రహం



అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ హేమంత్

గచ్చిబౌలి, జూలై 19(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలు సుఖవంతమైన జీవనం కొనసాగిస్తారని జోనల్ కమిషనర్ హేమంత్ బొర్కాడే అన్నారు. శనివారం తన చాంబర్‌లో జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్, రెవెన్యూ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతోనే గురువారం కురిసిన వర్షానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విచారణ వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజల ఆదరణ లభిస్తుందన్నారు. గురువారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయని, జీహెచ్‌ఎంసీ ఇంజనీర్లు హైడ్రా అధికారులతో కలిసి పనిచేస్తే సమస్యలు ఉండవన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రతి ఉద్యోగి సమన్వయంతో పనిచేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో రోడ్లపై వరదనీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అండర్‌పాస్‌ల వద్ద నీరు చేరుతుందని, ఆ నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఫ్లైఓవర్‌పై నీరు నిలవడంపై ఆగ్రహం..

శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కొత్తగూడ చౌరస్తాలోని అండర్‌పాస్ వద్ద వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రెండుమూడు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయన్నారు. కొత్తగూడ ఫ్లైఓవర్‌పై నుంచి వర్షపునీరు కిందకు వెళ్లే మార్గం లేక అక్కడే నిలిచిపోవడం విచారకరమన్నారు. పారిశుధ్య కార్మికులు, అధికారులు, ఇంజనీర్లు ఏం చేస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో హైడ్రా అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన



లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో శుక్రవారం కురిసిన వర్షానికి జలమయమైన కాలనీల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లపై నిలిచిన వరద నీటిని జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి బయటకు తరలించారు. స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది, రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, జనార్దన్, గోపాల్, కైసర్, సుధాకర్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖేల్‌కాలనీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరంలో వివిధ సబ్జెక్టులలో బోధన కోసం అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.కవిత తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో 55శాతం మార్కులతో పీజీలో ఉత్తీర్ణత సాధించి, అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం ఉత్తీర్ణత సాధించి ఉంటే అర్హులన్నారు. పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఆంగ్లం, తెలుగు, చరిత్ర, రాజనీతిశాస్త్రం, కామర్స్ గణితం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల అధ్యాపకులు కాలేజీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

వరద నీటి కాలువ నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజునగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను శనివారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో వరదనీటి కాలువ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



శానిటేషన్ సిబ్బందికి కిట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

శానిటేషన్ సిబ్బందికి కిట్ల పంపిణీ

హైదర్‌నగర్, జూలై 19(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బాగ్ అమీర్ వార్డు కార్యాలయంలో వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను శనివారం కార్పొరేటర్ రోజాదేవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని రక్షణ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో నాణ్యతతో కూడిన సామగ్రిని అందజేశామని, ఈసారి మాత్రం కిట్లలో సామగ్రిని తగ్గించి ఇచ్చారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, యాదగిరి, మురళి, జగదీష్‌గౌడ్, రవీందర్‌రావు, నరహరి, సతీష్, సంపత్ పాల్గొన్నారు.

బోనాలకు ఆహ్వానం



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి బోనాల ఉత్సవాలకు రావాలని ఆహ్వానిస్తున్న దొడ్ల రామకృష్ణగౌడ్
-హైదర్‌గర్, జూలై 19(ఆంధ్రజ్యోతి)

ఫ్లైఓవర్‌పై నీరు నిలవడం ఏంటి?

- తీవ్ర చర్చనీయాంశంగా మారిన శుక్రవారం నాటి ఘటన
- కొత్తగూడ ఫ్లైఓవర్‌పై వర్షపు నీరు నిలవడంపై ప్రజల ఆగ్రహం
- అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న ఘటన




ఫ్లైఓవర్‌పై నిలిచిన వర్షపు నీరు.. ఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

గచ్చిబౌలి, జూలై 19(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నుంచి హఫీజ్‌పేట వరకు, బొటానికల్ గార్డెన్ నుంచి శిల్పారామం వైపు నిర్మించిన ఫైవంతెన నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. వర్షపు నీరు కిందకు వెళ్లే మార్గం లేకపోవడంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కొత్తగూడ ఫ్లైఓవర్‌పై నీరు నిలవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ అంశం గత రాత్రి నుంచి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వర్షపు నీరు నిలవడం అధికారుల అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ఓ వైపు ఏటవాలుగా నిర్మించాల్సిన ఫ్లైఓవర్‌ను స్లోపు లేకుండా నిర్మించడంతో సమస్య తలెత్తిందని వాహనదారులు చెబుతున్నారు.

అధికారుల అలసత్వంతోనే..

వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఫ్లైఓవర్లు ఇలా నిర్మిస్తారా? కాంట్రాక్టర్ అశ్రద్ధ, అధికారుల అలసత్వంతోనే ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకరోజు వర్షానికే పరిస్థితి ఇలా ఉంటే రోజుల తరబడి కురిసే భారీ వర్షాలకు ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షపు నీరు నిలవడానికి కారణాలను శనివారం అధికారులు పరిశీలించారు. ఫ్లైఓవర్ సమాంతరంగా ఉందని, నీరు కిందకు వచ్చే పైపుల్లో చెత్త పేరుకుపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు గుర్తించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

ఆగస్టు 10న ‘రన్ ఫర్ ఎస్ఎంఏ-2025’

హైదరాబాద్ సిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ) ప్రభావిత కుటుంబాలకు మద్దతు అందించే ఉద్దేశంతో తల్లిదండ్రుల ఆధ్వర్యంలో క్యూర్ ఎస్ఎంఏ ఇండియా పేరుతో సేవా సంస్థను నిర్వహిస్తున్నారు. కాగా, ఈ సంస్థ ఆగస్టు 10వ తేదీన ‘క్యూర్ ఎస్ఎంఏ ఇండియా-రన్ ఫర్ ఎస్ఎంఏ-2025’ పేరుతో 3వ విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధా రామాదేవి, డాక్టర్ గిరిరాజ్ చందక్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సీఈవో నవేద్ ఆలమ్‌ఖాన్, క్యూర్ ఎస్ఎంఏ ఇండియా ట్రస్టీలు శ్రీలక్ష్మి, అర్చన ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

అధిక లాభాల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

రాయదుర్గం, జూలై 19(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెంకటరమణయ్య అనే పాతనేరస్తుడు యూఎస్ డాలర్ల మార్పిడి కమీషన్ ద్వారా అధిక లాభాలు సంపాదించవచ్చని అరుణ్ అనే వ్యక్తిని నమ్మించాడు. గచ్చిబౌలి డీఎల్‌ఎఫ్ వద్ద అతడి నుంచి ఈ నెల 14న రూ.30 లక్షలు తీసుకుని పరారయ్యాడు. వెంటనే అరుణ్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు శనివారం శ్రీరాంనగర్ కాలనీ యూసఫ్‌గూడలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ హబీబ్ ముల్లాఖాన్ తెలిపారు. మరో నిందితుడు శివను పట్టుకోగా అతడు తప్పించుకుని పరారయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

పాఠశాలలో బోనాల ఉత్సవాలు

కుత్బుల్లాపూర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం బోనాల ఉత్సవాలను విద్యార్థులు వైభవంగా జరుపుకున్నారు. వెన్నెలగడ్డలోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ విద్యార్థులు ఎంత్సరాలల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఆకట్టుకున్నారు. విద్యార్థినులు సాంప్రదాయ చీరకట్టుతో బోనాలను ఎత్తుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా చింతల్‌లోని త్రివేణి, వెంకటేశ్వరనగర్‌లోని సత్‌జ్ఞాన్ స్కూల్లోనూ బోనాల ఉత్సవాలను నిర్వహించారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

పేట్‌బషీరాబాద్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సంక్షేమ సంఘం సభ్యులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు నర్సింహులు , కోశాధికారి చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి చిరంజీవి, గురుమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శనివారం కలిసి తమ కాలనీల్లోని సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే.. అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

' నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా'

జీడిమెట్ల,జూలై 19 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బిహార్‌గల్లీ, సీసాలబస్తీ, సోమయ్యనగర్‌ల్లో రూ.30 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సోమయ్యనగర్‌లో జరిగిన అమ్మవారి బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కె.జగన్, జైహింద్, వేణు, అశోక్, మారయ్య, సాజిద్, పాల్గొన్నారు.



భౌరంపేట పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

దుండిగల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : యూత్ ఫర్ సేవా సర్వీస్ సహకారంతో దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట, మల్లంపేటల్లోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో 200 మంది పేద విద్యార్థులకు బీజేపీ నాయకులు స్కూల్ బ్యాగ్‌లు, పెద్ద బాలశిక్ష, నోట్ బుక్స్ తదితరాలు అందజేశారు. మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌మల్లారెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి శనివారం వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ ఏదో రకంగా సాయం అందజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, యూత్ ఫర్ సేవా వలంటీర్, సతీష్, కార్తీక్, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, రమేష్, బీజేపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి, అంజనేయులు, అతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌కానిగూడలో తాగునీరు వృథా



గాజులరామారం డివిజన్‌లోని మెట్‌కానిగూడలో రెండు నెలలుగా తాగునీరు వృథాగా పోతోంది. తాగునీటి పైప్‌లైన్ మ్యాన్‌హోల్ వద్ద లీకేజీ అయి నీరు రోడ్డుపై పారుతోందని, అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

షాపూర్‌నగర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి):



శ్రీశైలంగౌడ్‌ను శాలువాతో సన్మానిస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం: కూన

షాపూర్‌నగర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన పలు బస్తీల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలంగౌడ్‌ను శనివారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి తమ బస్తీ, కాలనీల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్‌నగర్ టెంపుల్ నూతన కార్యవర్గం సభ్యులు మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. బతుకమ్మబండ అభివృద్ధి మరింత సహకరించాలని స్థానికులు కోరారు.



ఓ ఇంటి ఆవరణలోకి చేరిన వర్షం నీరు



చెరువును తలపిస్తున్న సంజీవయ్యనగర్, వాజ్‌పాయినగర్ సరిహద్దు రోడ్డు



ఇంట్లోకి నీరు వస్తుందనే ఆందోళనతో తాళం వేసి వెళ్లిన ఓ కుటుంబం



వాజ్‌పాయినగర్‌లోని ఓ ఇంటిలోకి చేరిన నీరు

ఇళ్లలోకి వాననీరు.. జనాల అగచాట్లు

- భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల జలమయం
- ఆందోళనతో బంధువుల ఇళ్లకు వెళ్లిన కొందరు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు రోడ్లపై పారడంతో గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం, బాలయ్యనగర్, కట్టమైసమ్మబస్తీ, పోచమ్మబస్తీలు దుర్గంధభరితంగా మారాయి. కట్టమైసమ్మబస్తీలో ఇళ్లలోకి నీరు చేరింది. అదే విధంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పాయినగర్‌లో వర్షం నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మొదటి రోడ్డు, గోపయ్య గల్లీలలో ఇళ్లలోకి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొందరు మళ్లీ తమ ఇళ్లలోకి నీరు వస్తుందేమోననే ఆందోళనతో ఇంటికి తాళాలు వేసి, నీరు ఇంట్లోకి రాకుండా గేటు వద్ద రేకులు అడ్డుగా పెట్టి బంధువుల ఇళ్లకు వెళ్లిపోయారు. కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలతో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోనూ భారీ వర్షం కురిసింది.



బాలయ్యనగర్‌లో కురిసిన వర్షానికి రోడ్డుపై పారుతున్న మురుగునీరు



మహదేవపురంలో రోడ్డుపై పారుతున్న వరద నీరు

కాలనీల్లోకి సున్నం చెరువు నీరు

- తీవ్ర ఆందోళనకు గురైన 'మల్లంపేట' ప్రజలు
- నీటిని దారి మళ్లించిన హైడ్రా అధికారులు

దుండిగల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గ్రామ ప్రధాన రహదారి పక్కనే ఉన్న కాలనీలు, వ్యాపార సముదాయాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ఆయా కాలనీల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా ఈ రోడ్డు పక్కన ఉన్న సున్నం చెరువు వర్షం నీటితో పూర్తిగా నిండిపోయింది. నీరు ఎటూ వెళ్లే మార్గం లేక రోడ్డు మీద ఏరులై పారుతుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అంతేకాకుండా ఆ నీరు సమీపంలోని కాలనీల్లోకి చేరింది. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఇక్కడి కాలనీల్లో భారీగా నీరు చేరింది. భయాందోళనకు గురైన స్థానికులు ఈ విషయంపై హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు, సిబ్బంది వచ్చి శుక్రవారం రాత్రంతా ఇక్కడ వరద పరిస్థితిని పర్యవేక్షించారు. తెల్లవారే వరకు ఆ చెరువు నీరు ఇళ్లలోకి రాకుండా దారి మళ్లించారు. పరిస్థితి అదుపులోకి వచ్చింది ఫర్వాలేదు అనేకునే లోపు శనివారం సాయంత్రం తిరిగి వర్షం మొదలైంది. దీంతో స్థానికులు, వ్యాపారస్తులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం ఉదయమే మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్ గండిమైసమ్మ-దుండిగల్ మండల తహసీల్దార్ కలిసి సున్నం చెరువును సందర్శించి, అక్కడి పరిస్థితిని పరిశీలించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. కాగా, సున్నం చెరువునుంచి నీరు కాలనీల్లోకి రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.



కాలనీకి వస్తున్న మల్లంపేట చెరువు నీటిని పరిశీలిస్తున్న హైడ్రా, రెవెన్యూ సిబ్బంది

చెరువులను తలపిస్తున్న రహదారులు

పేట్‌బషీరాబాద్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : రెండ్రోజులుగా కురుస్తున్న వర్షంతో కొంపల్లి మున్సిపల్ పరిధిలోని జయభేరి పార్కు వాసులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వరద నీరు వెళ్లే నాలాలు కబ్జాకు గురికావడంతోనే భారీ వర్షం పడినప్పుడు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై నిలుస్తున్న నీటిలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రహదారులపై వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. కాగా, శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షంలో మున్సిపల్ సిబ్బంది రహదారిపై నిలిచిన నీళ్లు సాఫీగా పోయేలా చేశారు. అయినా పరిస్థితి చెరువులను తలపిస్తున్నాయి.



వరద నీటిలో నిలిచిపోయిన కారు

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

పేట్‌బషీరాబాద్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): దూలపల్లి గ్రామంలోని తుమ్మారు చెరువులో శనివారం గుర్తుతెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. పేట్‌బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. తుమ్మారు చెరువులో శనివారం మహిళ మృతదేహం తేలియాడుతుండగా గమనించిన స్థానికులు డయల్ 100కు సమాచారం ఇచ్చారు.

పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి గజ ఈతగాళ్లతో మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతురాలి వయస్సు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఒంటిపై గ్రీన్ కలర్ చీర, గాజులు, కుడి చేతిపై నిజం బాలయ్య అనే పేరుతో పచ్చబొట్టు ఉందని పోలీసులు తెలిపారు. మృతురాలి వివరాలు తెలుసుకొనేందుకు పోలీసులు స్థానికులను ఆరా తీసినా ప్రయోజనం లేదు. దీంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళ రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

వరద నీటి తరలింపునకు పోలీసుల ప్రత్యేక చొరవ

గాజులరామారం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ సెలవు పెట్టకుండా విధుల్లోనే నిమగ్నమయ్యారు. శుక్రవారం కురిసిన వర్షంలో రోడ్డుపై వరద నీరు నిలిచి వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి, గండిమైసమ్మ చౌరస్తా, చింతల్ షా థియేటర్, గాజులరామారంలో రోడ్లపై నిలిచిన వరద నీటిని తరలించేందుకు పోలీసులు తమవంతు సహాయం చేశారు. ముఖ్యంగా సూరారంలో వరద నీటితో కొట్టుకు పోయిన రోడ్డును జేసీబీతో మట్టిని పోయించి చదును చేయించి రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేశారు.



సూరారంలో రోడ్డుపై కంకర, మట్టి పోయిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

మియాపూర్ - గండిమైసమ్మ రోడ్డు 6 లైన్లు

- ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం
- కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుల వినతికి స్పందించిన మంత్రి

దుండిగల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి):మియాపూర్ నుంచి గండిమైసమ్మ వరకు ఆరు లైన్ల రోడ్డు విస్తరణ కోసం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు శనివారం మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమ య్యారు. మియాపూర్ రోడ్డు నుంచి బాచుపల్లి మీదుగా గండిమైసమ్మ వరకు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ఈ రోడ్డును విస్తరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. గండిమైసమ్మ నుంచి బాచుపల్లికి వెళ్లే దారిలో 1.5 కిలో మీటర్ల మేర రోడ్డు ఫారెస్టును ఆనుకొని ఉండటం వలన అనుమతుల విషయం జటిలంగా మారిందని మంత్రికి వివరించారు. అదే విధంగా జీడిమెట్ల నుంచి షాపూర్‌నగర్‌కు వెళ్లే పైప్‌లైన్ రహదారిలో స్టీల్ బ్రిడ్జి పనులు కూడా పూర్తి చేయించేలా చూడాలని కోరారు. తమ విన్నపానికి స్పందించిన మంత్రి వెంటనే జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీ కమిషనర్లతో మాట్లాడి మియాపూర్ నుంచి గండిమైసమ్మ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు త్వరగా ప్రణాళికలు సిద్ధం చేసి, సెప్టెంబర్‌లో పనులు ప్రారంభాలని ఆదేశించారని హన్మంత్‌రెడ్డి తెలిపారు. అలాగే, జీడిమెట్ల నుంచి షాపూర్‌నగర్‌కు వెళ్లే పైప్‌లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు వజ్రేష్‌యాదవ్, పరమేష్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఆపరేషన్ ముస్కాన్‌తో 283 మంది పిల్లలకు రక్షణ

హైదరాబాద్ సిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి):సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతలో 283 మంది పిల్లలను రక్షించి, అందులో 273 మందిని వారి కుటుంబీకులకు అప్పగించామని సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన తెలిపారు. జూలై 1 నుంచి ప్రారంభమైన ఆపరేషన్ ముస్కాన్‌లో షీటీమ్స్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షీ టీమ్స్ వారం రోజుల వ్యవధిలో 129 డెకాయి ఆపరేషన్స్ చేపట్టిందని, భరోసాలో 31 కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించామని ఆమె అన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు

ఆగస్టు 10న 'రన్ ఫర్ ఎస్ఎంఏ-2025'

హైదరాబాద్ సిటీ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ) ప్రభావిత కుటుంబాలకు మద్దతు అందించే ఉద్దేశంతో తల్లిదండ్రుల ఆధ్వర్యంలో క్యూర్ ఎస్ఎంఏ ఇండియా పేరుతో సేవా సంస్థను నిర్వహిస్తున్నారు. కాగా, ఈ సంస్థ ఆగస్టు 10వ తేదీన 'క్యూర్ ఎస్ఎంఏ ఇండియా-రన్ ఫర్ ఎస్ఎంఏ-2025' పేరుతో 3వ విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధా రామాదేవి, డాక్టర్ గిరిరాజ్ చందక్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సీఈవో నవేద్ ఆలమ్‌ఖాన్, క్యూర్ ఎస్ఎంఏ ఇండియా ట్రస్టీలు శ్రీలక్ష్మి, అర్చన ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



పాల్గొన్న డీఈఓ విజయకుమారి, సీఐ మల్లేష్ తదితరులు

చదువుతోనే ఉన్నత శిఖరాలు : డీఈఓ

గాజులరామారం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని డీఈఓ విజయకుమారి అన్నారు. గాజుల రామా రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నూతన శిష్య స్వీకరణ ఉత్సవాలకు ఆమె జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే చదువుపై శ్రద్ధ తీసుకుంటే భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. స్మార్ట్‌ఫోన్‌లకు అలవాటు పడకుండా చదువుపై దృష్టి పెడితే ఆ చదువే మనకు సమాజంలో గౌరవాన్ని తెస్తుందన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈఓ సన్మానించారు. కార్యక్రమంలో నాలుగు మండలాల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు, తల్లిదం డ్రులు, నూతనంగా చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.